
చెన్నూర్‌లో పటాకులు కాల్చి సంబురాలు నిర్వహిస్తున్న చెన్నూర్, ఆస్నాద్ మండలాల నాయకులు


కాగజ్‌నగర్: సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు


ఆసిఫాబాద్ టౌన్: ఆసిఫాబాద్‌లో కోవ లక్ష్మి నివాసం ఎదుట సంబురాల్లో పాల్గొన్న నాయకులు


నెన్నెల: నెన్నెలలో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


తాంసి: సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


నేరడిగొండ: బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌కు బీ ఫామ్ ఇవ్వడంపై సంబురాలు


సారంగాపూర్: పటాకులు కాలుస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


ఇచ్చోడ: పటాకులు కాలుస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


మంచిర్యాల ఐబీలో నినాదాలు చేస్తున్న నాయకులు

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా శ్రేణుల సంబురాలు
- పటాకులు కాల్చి.. మిఠాయిలు పంపిణీ
- ప్రధాన చౌరస్తాల మీదుగా భారీ ర్యాలీలు
- జై తెలంగాణ.. జైజై కేసీఆర్ నినాదాల హోరు

# బీఆర్ఎస్ జోరు

## మ్యానిఫెస్టో విడుదల, బీ-ఫామ్‌ల అందజేతపై హర్షం

బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేయడంతో పాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే బీఆర్ఎస్ అభ్యర్థులకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీ-ఫామ్‌లు అందించడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా సంబురాలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నాయకులు పటాకులు కాల్చి.. మిఠాయిలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం పాల్గొన్నారు. తాండూర్ ఐబీలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పటాకులు కాల్చి.. జై తెలంగాణ.. జైజై కేసీఆర్.. నినాదాలతో హోరెత్తించారు. చెన్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి..మిఠాయిలు పంపిణీ చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి ఇంటి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా పాల్గొన్నారు. సిర్పూర్(టీ)లో కార్యకర్తలు పటాకులు పేల్చి.. మిఠాయిలు పంపిణీ చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజానీతో పాటు పార్టీ నాయకులు నృత్యాలు చేశారు. బోథ్ బస్టాండ్, జైనథ్ మం డలం భోరజ్‌లో పటాకులు కాల్చి.. నినాదాలతో హోరెత్తించారు. ఇచ్చోడ, సిరికొండ, నార్నూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేశారు. నిర్మల్ జిల్లా పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథానికి పూజలు చేశారు. పటాకులు కాల్చి.. క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ తీశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో 100 సీట్లు గెలవడం ఖాయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు అల్లోల గౌతం రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్ పాల్గొన్నారు. భైంసాలో పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయం ముందు పటాకులు కాల్చారు. ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీ పాలాభిషేకం చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

### పేదలకు ఎన్నికల వరాలు..

- రేషన్ దుకాణాల ద్వారా సన్నం బియ్యం సరఫరా
- తెల్ల కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా
- ఆసరా పింఛన్లు ఐదేండ్లలో రూ.5 వేలు
- దివ్యాంగులకు రాబోయే ఐదేండ్లలో రూ.6016
- వచ్చే ఐదేండ్లలో రైతుబంధును ఎకరాకు రూ.15 వేలు
- అర్హులైన పేద మహిళలకు ప్రతి నెలా రూ.3 వేల జీవనభృతి
- రూ.400లకే గ్యాస్ సిలిండర్
- ఆరోగ్య శ్రీ గరిష్ఠ పరిమితి రూ.15 లక్షలకు పెంపు
- ఇంటి జాగ లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు
- అగ్రవర్ణ పేదలకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున రెసిడెన్షియల్ స్కూల్
- మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు
- అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ


జైనూర్: జైనూర్‌లో సంబురాల్లో భాగంగా నినాదాలు చేస్తున్న నాయకులు


సిర్పూర్(టీ) : మండల కేంద్రంలో పటాకులు కాల్చుతున్న నాయకులు


కాసిపేట: కాసిపేటలో సంబురాల్లో పాల్గొన్న నాయకులు


దిలావర్‌పూర్: సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


ఖానాపూర్ : సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


బాసర: రైల్వేస్టేషన్ ఎదుట పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు


లక్ష్మణచాందా: పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జైనథ్ : భోరజ్‌లో సంబురాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

# అల్లరి
ALLARI

### చెప్పుకోండి

1. జ్ఞానపీఠ్ అవార్డు పొందిన మొదటి భారతీయ మహిళ ఎవరు?
2. భారతదేశం-శ్రీలంకను విడదీసే జలసంధి ఏది?
3. మంచుతో చేసిన ఇంటిని ఏమని పిలుస్తారు?



## జింక తెలివి

కథ

**సుందరవనం** అనే అడవిలో ఒక జింక ఉండేది. అది ఒకరోజు గడ్డి మేస్తూ ఉండగా.. దూరంగా పెద్దపులి కనిపించింది. వెంటనే జింక భయంగా చెట్టు చాటున దాక్కున్నది. పెద్దపులి తన తలను నిలువుగా ఊపుతూ వెళ్లడం గమనించింది. 'ఓహో! ఈ పులికి తల నిలువుగా ఊపడం అలవాటుగా ఉన్నట్టుంది!' అని అనుకున్నది. పెద్దపులి వెళ్లిన తర్వాత చెట్టు చాటునుంచి బయటికి వచ్చింది. అయితే, అంతలోనే ఆ పెద్దపులి వెనక్కి తిరిగి.. పరిగెత్తుకుంటూ జింక ఉన్న వైపే వచ్చింది. దాంతో జింకకు ఏం చేయాలో తోచక.. వేగంగా దగ్గరలో ఉన్న మడుగులో దూకింది. ఈదుకుంటూ వెళ్తున్న జింక కాలును.. ఆ మడుగులో ఉన్న ఒక పెద్దమొసలి పట్టుకుంది. ఎంత గింజుకున్నా విడిపించుకోలేక పోయింది. 'అయ్యో! నా పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అయింది. పెద్దపులి నుంచి తప్పించుకున్నానని అనుకుంటే.. ఈ మొసలితో ప్రాణగండం ఏర్పడింది' అని బాధపడింది. అయినా.. ధైర్యం కోల్పోకుండా ఉపాయం ఆలోచించింది జింక. ఇంతలో ఆ పెద్దపులి దప్పికతో వచ్చి మడుగులోని నీటిని తాగసాగింది. వెంటనే ఆ జింక.. "ఓ మొసలి మామా! నన్ను నువ్వు పట్టుకున్నావు. కానీ, నన్ను తినడం నీ ఆరోగ్యానికి మంచిది కాదు. ఎందుకంటే నేను వింతవ్యాధితో బాధపడుతున్నాను. నన్ను తిన్నవారికి నాకున్న రోగం వస్తుందని వైద్యం చేసే ఎలుగుబంటి నాతో చెప్పింది. ఆ సంగతి ఈ పెద్దపులికీ తెలుసు. అందుకే అది నన్ను ఇందాక తినకుండా విడిచిపెట్టింది. ఏ జబ్బూ లేకుంటే ఈ పెద్దపులి నన్ను వదిలిపెడుతుందా!? నువ్వే చెప్పు!" అని మొసలితో అన్నది. అప్పుడు మొసలి.. "నీ మాటలు నమ్మలేను. నా నుంచి తప్పించుకోవాలని చూస్తున్నావు!" అన్నది. అప్పుడు జింక మరింత ధైర్యంగా.. "నా మాటలు నిజమో! కాదో.. ఆ పులిమామను అడుగు. అది నీకు నా సంగతి చెబుతుంది" అని పెద్దపులిని చూపించింది. అప్పుడు మొసలి, పెద్దపులితో.. "పులి మామా! ఈ జింక చెప్పినది నిజమేనా! దీనికి వింత జబ్బు ఉన్నదా!" అని అడిగింది. మొసలి మాట విన్న ఆ పెద్ద పులి అలవాటు ప్రకారం.. 'ఔను!' అన్నట్లుగా తన తలను నిలువుగా ఊపింది. వెంటనే మొసలి భయపడి.. 'ఓహో! అందుకే ఈ జింక భయపడకుండా ఉంది. పెద్దపులి కూడా ఈ జబ్బు 'నిజమే!' అంటున్నది. ఇలాంటి దాన్ని తింటే నేను, నా పిల్లలు చావడం ఖాయం. దీన్ని వదిలి పెట్టడమే నయం!' అనుకొని, దాన్ని వదిలిపెట్టింది. మొసలి బారి నుంచి తప్పించుకున్న జింక.. పెద్దపులి వెళ్లిపోవడం గమనించి, చెంగుచెంగున అక్కడినుంచి ఇంటికి వెళ్లిపోయింది.

**నీతి :** అపాయం వచ్చినప్పుడు అధైర్య పడవద్దు. ఉపాయంగా బయటపడాలి.

• సంగనభట్ల చిన్న రామకిష్టయ్య



### ఆ పదమేంటి?

ఇచ్చిన ఆధారాలతో సరైన పదాన్ని కనుక్కోండి.




### లెక్కలతో ప్రయాణం

ఇచ్చిన ఆధారాల సాయంతో.. కూడికలు-తీసివేతలు చేస్తూ.. పిల్లకోడి తన తల్లికోడిని చేరే దారి చూపండి.




### పదసృష్టి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Length

Ex : Leg

### పద్య మాల

పుకార్లు శత్రువుల ద్వారా పుట్టి.. అజ్ఞానుల ద్వారా పాకి.. మూర్ఖుల ఆమోదాన్ని పొందుతాయి.

• గౌతమ బుద్ధుడు

జవాబులు

జవాబులు : 1. ఆశాపూర్ణాదేవి, 2. పాక్ జలసంధి, 3. ఇగ్లూ
ఆ పదమేంటి? : APPLE

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా :
zindagi@ntnews.com